# క్షేత్ర మహత్యము

శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి క్షేత్రము భాగ్యనగరమునకు 55 కి.మి దూరములో జాతియరహదారి నెం.44 తూప్రాన్, పోతరాజుపల్లి కమాన్ నుండి 6 కి.మి దూరములో గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ పోవు దారితో పవిత్ర హరిద్రానది (హల్దివాగు) ఒడ్డున వెలసియున్నది, కృతాయుగములో దుష్టశిక్షణ, శిష్ట రక్షణ కొరకు నృసింహ అవతారము వలన వెలువడిన ధ్వనికి భూనభోంత రాళములు దద్దరిల్లెను. శ్రీ నృసింహ గర్జన కొండలలోనికి, కొండ సారంగములోనికి, గుహలలోనికి, ఆరణ్య ప్రాంతములోనికి ఎత్తయిన పర్వత శ్రేణులలోనికి, నదీ ప్రవాహక ప్రాంతము లోనికి వ్యాపించెను. శ్రీ నాచగిరి (శ్వేతగిరి) లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రము కూడా అటువంటి ప్రాంతములలో ఒకటి.

గార్గేయ మహర్షి నవనాథ మునులు నాచగిరి యందలి ఎత్తయిన గుండ్ల నుండి వెలువడి నృసింహ గర్జన విని, ఈ స్థలము తపమాచరించుటకు సరియైనదని ఎంచి తపమాచరించిరి, శేషశాయి మాదిరి గల గుహను పరిశీలించగా శ్రీ స్వామి వారు స్వయంభువుపై ఆర్చావతార మూర్తిని చూచి ఆనందించిరి,

శ్రీ నరసింహ అనుగ్రహముతో (హరిద్రానది) హల్దివాగు పసుపు కుంకుమ పోలిన భూముల గుండా నీలి వర్ణోదకము నింగికెగిసిన ఉత్సాహములో అరుణ జ్యోతుల హరతి పట్టు కోని పశ్చిమ దిశగా బయలుదేరి. శ్రీ స్వామి వారి పాదములు కడుగుచు ఉత్తర దిశగా ప్రవహించుచున్నది.

నాచర్ అనే భక్తుడు శ్రీ స్వామి వారికి సేవ చేసెను వారి సేవా ఫలితముగా భక్తుని కొరిక పై ఇచ్చట వెలసెనని చెప్పుదురు. శ్రీ నరసింహ స్వామి వారిని దాదాపు 5000 సంవత్సరముల నుండి అర్చించి, పూజింపబడుచునారు. ఒకానొక సమయములో కృష్ణావదూత అను భక్తుడు శ్రీ స్వామి వారికి సేవ చేయుచు కాలము గడుపుచుండెను వారిని భక్తులు శ్రీ నృసింహ స్వామి వారి ప్రతినిధిగా భావించెడివారు. శ్రీ స్వామి వారికి నిత్య విధి కార్యక్రమములను నిర్ణయించెను అనేక విధముల సేవచేసి స్వామి వారి మహత్తును లోకమునకు చాటెను శ్రీ స్వామి వారికి భక్తి భావముతో దర్శించిన శత్రుబాధ నివారణమగును ప్రయోగములు శమించును భూత, ప్రేత పిశాచ బాధలు నివారించబడును మరియు దీర్ఘ రోగములు శమించెను కోర్టు తగాదాలు పరిష్కరించబడును. కుటుంబ శాంతి, సంతానము, ఉద్యోగము, వ్యాపారము వివాహ సంబంధములు కుదురును అని వారి అనుభవము లోకమునకు చాటిరి

ఈ దేవాలయము ద్వైతులకు అద్వైతులకు, విశిష్టాద్వైతులకు మరియు ఇతర మతముల వారికి కల్పతరువై, మరియు మనోభావమందిరమై విరాజిల్లుతున్నది.

ఇట్టి మహిమాన్విత చరిత్ర కలిగిన ఇట్టి దేవస్థానమునందు జరుగు పుజాది కార్యక్రములలో పాల్గోని, సేవించి శ్రీ స్వామివారి కృపాకటాక్షములను పొందగలరు.

Note:-

For Donation Temple A/c No

1). APGVB A/c 1812715238 (IFSC CODE – SBIN ORRAPGB)

2). Corporation Bank A/c No 15272 (IFSC CODE – Corp 0000708)